
# ఉరుముల మెరుపుల వాన



శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 10

ఆదివారం సాయంత్రం కురిసిన వర్షంతో ఉపశమనం పొందింది. ఉదయం నుంచి ఎండ వేడిమితో తల్లడిల్లిన జనం సాయంత్రం 7 గంటల నుంచి హఠాత్తుగా కురిసిన వర్షంతో హమ్మయ్యా అని ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం నుంచి ఎండ వేడికి వడగాల్పులతో ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం ప్రారంభం అయిన వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గింది. ఇక ఉరుము జనాల్ని భయభ్రాంతుల్ని చేసింది. ఢమ ఢమా అంటూ ఉరమటంతో , అయితే ముందస్తు ఖరీఫ్కు సిద్దమౌతున్న రైతన్నలకు ఈ వర్షాలు జలమయమయ్యాయి. మున్సిపల్ కాలువల్లోని దుర్గంధం కొట్టుకుపోయింది. అయితే సినిమా వీధిలోని ఓ మార్టు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# దేశ రక్షణ కమ్యూనిస్టులతోనే సాధ్యం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

కడప పెన్ పవర్ ఆగస్టు 10

దేశానికి రక్షణగా నిలబడింది నిలిచేది కమ్యూనిస్టులు మాత్రమేనని ఆదివారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రెండవ మహాసభల ప్రారంభ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. బహిరంగ సభను ఉద్దేశించి ముద్దుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ దేశ సంపదనంతను కార్పొరేట్ రంగాలకు దోచిపెడుతున్నారని స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ప్రజల సొమ్ముతో నిర్మితమైనటువంటి ఎల్ఐసి రైల్వే విమానం ఓడరేవులు రోడ్లు బ్యాంకులు బిఎస్ఎన్ఎల్ ఇలా అన్నిటిని అదా నీ అంబానీలకు కారు చౌకగా అమ్మేస్తున్నారని మోడీ పరిపాలనలో ఈ దేశంలో ఒక్క ఉపాధి అవకాశం కూడా దొరకలేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మాట ఏమైంది మోడీ అని ఆయన ప్రశ్నించారు కార్పొరేట్ రంగాల వారికి 16 లక్షల 50 కోట్లు బ్యాంకు రుణాలు మాఫీ చేశారని దేశ ప్రజల సొమ్మును కార్పొరేట్ రంగాలు వారు స్వదేశంలో దోచుకున్న సొమ్ము విదేశాల్లో దాచుకుంటున్నారని ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ లో తెరవండి 15 లక్షల వేస్తానని చెప్పిన మాట ఏమైందని మరోపక్క దేశంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తానని ప్రశ్నించే గొంతుకులను ప్రతి ఒక్కరిని మావోయిస్టులుగా ముద్ర వేసి హతమారుస్తున్నారని దేశ సమగ్రత పైన లేని చిత్తశుద్ధి ప్రశ్నించే గొంతుకులపై పెడుతున్నారని దేశంలోని ప్రజలు మేధావి వర్గం దేశ అభివృద్ధి కోరుతూ ఉంటే దేశాన్ని పరిపాలించే వారు మాత్రం దేశభక్తి పేరుతో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి దేశ పురోగతికి అడుగులు వేస్తున్నారని ఇవన్నీ ఒక ఎత్తు అయితే కేంద్ర ప్రభుత్వానికి 400 పార్లమెంట్ సీట్లు ఇస్తే బి ఆర్ అంబేద్కర్ గారు రూపొందించిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామని మార్చి మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని చూస్తున్నారని వారు అన్నారు.ప్రశ్నించే గొంతులను ఉద్యోగ అడిగే హక్కును ప్రజలను స్వేచ్ఛగా జీవించే హక్కులను కాలరాస్తూ మనుధర్మశాస్త్రమును దేశ ప్రజల పైన రుద్దే ప్రయత్నం చేసే విధంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో ఘోర వైఫల్యం చెందిందని సంవత్సరానికి రెండు కోట్ల నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించిందో పార్లమెంట్ సాక్షిగా ప్రకటించడం చేయాలని బేటి బచావో బేటి పడావో అని నినాదం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ ఇవ్వడంలో చేతులెత్తేసిందని 8 సంవత్సరాల పసిపాపను నలుగురు ఒక గుడిలో 8 రోజులపాటు ఘోరంగా మానభంగం చేస్తే ఆ దుర్మార్గులకి మద్దతుగా ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ అండగా నిలబడి రేపిస్టులకు మద్దతు ఇవ్వడం ఘోర వైఫల్యమని ఒకపక్క మణిపూర్ లో రాసుకున్న అల్లర్లను ఆపడంలో ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని ఆడవారను నగ్నంగా రోడ్లపై పోలీసులు లాఠీలతో కొట్టుకుంటూ తీసుకుపోతుంటే కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెలుసుకొని నిద్రపోతుందని ఎద్దేవా చేశారు . నరేంద్ర మోడీ ప్రశ్నిస్తే దేశద్రోహులంటున్నారని దేశభక్తి బిజెపి మాత్రమే ఉందని చెప్పడం చాలా విడ్డూరమని ఈ దేశ స్వాతంత్రం కోసం కమ్యూనిస్టులు దేశంలో ఉన్న జైళ్లలో మగ్గారని బిజెపి వాళ్లు ఆర్ఎస్ఎస్ వారు ఏ జైల్లో ఉన్నారో చెప్పగలరా అని ప్రశ్నించారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఒకపక్క నాశనం చేస్తూ వస్తే దానికి వృత్తాస్ పడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి భజన చేయడం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడదని కేంద్ర



ప్రభుత్వం ఆడిస్తున్న తోలుబొమ్మల రాష్ట్ర ప్రభుత్వం ఆడుతుందని రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం అవి ఇవ్వకుండా కాలయాపన చేస్తుంటే తిరిగి రెండోసారి అమరావతి అభివృద్ధి కోసం శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆహ్వానించడం సిగ్గుచేటని చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు పెంచడం పైన స్మార్ట్ మీటర్ల మీద తీరువ వ్యతిరేకత కనిపించిన బాబు గారు ఇప్పుడు ఆ స్పాట్ మీటర్లకు, విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజల మీద మోపడంలో వెనుకడుగు వేయడం లేదని స్మార్ట్ మీటర్లు ఇంటికి బిగిస్తే వాటిని పగలగొట్టమని ప్రతిపక్ష హోదాలో ప్రజలకు ఇచ్చిన పిలుపుని ఇప్పుడు స్మార్ట్ మీటర్లకు అనుమతులు ఎలా ఇచ్చారో బాబు గారు సమాధానం ప్రజలకు చెప్పాలని గతంలో విద్యుత్ చార్జీల పెంపుదలలో విద్యుత్ బషీర్బాగ్ ఉద్యమాన్ని తిరిగి చంద్రబాబుకి గుర్తు చేయాల్సి వస్తుందని , ప్రకృతి సంపదగా ప్రజల ఆహ్లాదకరంగా ఉండడానికి ఉండే హర్సి హిల్స్ ను రాందేవ్ బాబా ఒక్క ఇంచు ఇచ్చిన సీఎం క్యాంప్



కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 10 వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజీని సాధించుకొని జిల్లా అభివృద్ధికి దోహదపడాలని. ఆయన అన్నారు ఈ బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు అధ్యక్షత వహించక ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జల్లా విశ్వనాథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య,కార్యవర్గ సభ్యులు తోపు కిష్టప్ప టి రాధాకృష్ణ సాంబశివ మురళి , మనోహర్ రెడ్డి,సిద్ధిగాళ్ల శ్రీనివాసులు ఎం శివరామకృష్ణదేవరా జ్యోతి చిన్నయ్య మండెం సుధీర్, సుమిత్రమ్మ కోటేశ్వరరావు టిఎల్ వెంకటేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి రాజశేఖర్ జక్కల వెంకటేష్ సిపిఐ నాయకులు సలీం భాష వేణుగోపాల్ రెడ్డి రెడ్డి శేఖర్ నరేష్ మోహన్ రెడ్డి దేవా తిరుమల తదితరులు పాల్గొన్నారు. బహిరంగ సభకు ముందు మిషన్ కాంపౌండ్ నుండి బెంగళూరు బస్టాండ్ మీదుగా శ్రీకృష్ణ సర్కిల్ వరకు జెండాలతో వందలాదిమంది కమ్యూనిస్టులు కదం తొక్కారు.

# కొండ బిట్రగుంట దేవస్థానం అభివృద్ధికి శ్రీకారం చుట్టిన కావలి ఎమ్మెల్యే..

### ముమ్మరంగా కొండ బిట్రగుంట ఆలయ అభివృద్ధి పనులు..కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..

### విపిఆర్ దాతృత్వంతో.. కొండబిట్రగుంటకు కొత్త శోభ - శోభాయమానం.. బిలకూటక్షేత్రం

### అంగరంగ వైభవంగా విపిఆర్ దంపతుల చేతులమీదుగా కోనేరుకు శంకుస్థాపన - భక్తుల కలను సాకారం చేస్తున్న వేమిరెడ్డి దంపతులు

### కోనేరు నిర్మాణం పూర్తికి రూ.2.10 కోట్ల విరాళం - వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు పూర్తి చేయాలని నిర్ణయం

### వేంకటేశ్వరస్వామికి సేవ చేయడం మా పూర్వజన్మ సుకృతం - 1.65 కోట్లతో మహా ప్రాకార నిర్మాణానికి శంకుస్థాపన



బోగోలు పెన్ పవర్ ఆగస్టు 10

ఆధ్యాత్మికతకు సరికొత్త రూపం ఇస్తూ.. దాతృత్వంలో ఉన్నత శిఖరాన ఉన్న వేమిరెడ్డి దంపతులు మరో గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారు వెలిసిన కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి కోనేరు పునరుద్ధరణకు తమవంతుగా 2.10 కోట్ల విరాళం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మికానందాల నడుమ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గారితో కలిసి ఆదివారం కోనేరు శంకుస్థాపన కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొని శంకుస్థాపన చేశారు. అలాగే దేవాదాయ నిధులు 1.65 కోట్లతో ఆయన మహా ప్రాకారానికి కూడా శంకుస్థాపన పూర్తి చేశారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి గారు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవారిని దర్శించుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల వేదాశీర్వాదం అందుకున్నారు. పూజల అనంతరం స్వామివారి వేంచేపుగా కోనేరు ప్రాంగణానికి రాగా.. వేమిరెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సతీమణి జ్యోతి గారితో కలసి ఆలయ మహా ప్రాకారానికి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం విపిఆర్ దంపతుల దాతృత్వంలో నిర్మించనున్న కోనేరుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ.. కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆశీసులతో కోనేరు పునఃనిర్మాణానికి పూనుకోవడం పూర్వజన్మసుకృతమన్నారు. దాదాపు 2.10 కోట్లతో పుష్కరిణి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. స్వామివారు తమకు ఇచ్చిన దాంట్లోనే ఇదంతా చేస్తున్నామన్నారు. స్వామివారి పుష్కరిణి బాధ్యత మాకు దక్కడం అదృష్టమన్నారు. 800 ఏళ్ల చరిత్ర ఉన్న స్వామివారి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కోనేరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వామివారి ఆశీసులతో రాష్ట్రం, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రసన్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని పలుమార్లు అనుకున్నానని, కానీ కుదరలేదన్నారు. ఇప్పుడు కోనేరు శంకుస్థాపన సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శంఖు చక్రాలు తిరగేసి ఉండటం స్వామివారి ప్రత్యేకత అని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి 15 కోట్ల నిధులు సాధించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అలాగే టిటిడి తరపున వేద పాఠశాల ఏర్పాటుపై చర్చిస్తామని ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే కాదనకుండా కోనేరు నిర్మాణానికి అంగీకరించిన వేమిరెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలు, ప్రభుత్వ సహకారంతో దాదాపు 15 కోట్ల నిధులతో ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పాత కాలంలో బ్రిటిషర్లు స్వామివారి శక్తిని తగ్గించేందుకు తూర్పు దిశగా కాకుండా ఉత్తర దిశగా మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. అందుకే ఆ తప్పులను సరిదిద్దేందుకు ఇప్పుడు తూర్పు దిశగా మెట్లు, ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎంతోమంది దాతల సహకారంతో స్వామివారి ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో ఇక్కడ వేద పాఠశాల ఏర్పాటు చేయాలని టిటిడి బోర్డు మెంబర్ ప్రశాంతిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాకృష్ణ, కొండ బిట్రగుంట మాజీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి,టిడిపి కావలి ఏఎంసీ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, బోగోలు మండల కన్వీనర్ మలేపాటి నాగేశ్వరావు,సీనియర్ టీడీపి నాయకులు రావి విజయ్ కుమార్, ఇతర అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా తనిఖీలు.. పోలీస్ శాఖ



పులివెందుల పెన్ పవర్ ఆగస్టు 10

పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు..6 చెక్ పోస్టులతో పాటు 3 బార్డర్ చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు 12 న పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అద్దాలమర్రి బార్డర్ చెక్ పోస్ట్, అంబక పల్లి బార్డర్ చెక్ పోస్ట్, పార్నపల్లి బార్డర్ చెక్ పోస్ట్ లతో పాటు కణం పల్లి చెక్ పోస్ట్, నలగొండు వారి పల్లి, రాయలాపురం, చందమామ దాబా, అలవలపాడు రోడ్ సర్కిల్, ఎర్రిపల్లి చెక్ పోస్ట్ ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది వాహనాలను అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాతే అనుమతిస్తున్నారు. పెద్దమొత్తంలో నగదు, బంగారు లేదా ఇతర విలువైన వస్తువులు, మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టే వస్తువుల తరలింపుపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచారు. జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

# సోదరి చేత రాఖీ.... అంతలోనే రోడ్డు ప్రమాదంలో సోదరుడు మృతి...

మైదుకూరు పెన్ పవర్ ఆగస్టు 10

మైదుకూరు మండలం బసాపురం సమీపంలో తన సోదరి చేత రాఖీ కట్టించుకుని వస్తూ ఉండగా రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి. మృతి చెందిన యువకుడు యర్రగుంట్లకు చెందిన పవన్ (23) గా గుర్తింపు. సోదరి చేత రాఖి కట్టించుకుని ఇంటికి వస్తుండగా లారీ ఢీకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యతమయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న వైసీపీ ఉపాధ్యక్షులు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 10**

ఏర్పేడు మండలం సరస్వతి కండ్రిగగ్రామంలో పాల్మానమ్మ తల్లి కొలుపు సందర్భంగా యువ నాయకు లు కందప్ప వినోద్ కుమార్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నదర్శించుకున్న, ఏర్పేడు వైసిపి ఉపాధ్యక్షులు మునికృష్ణారెడ్డి ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నంరెడ్డి బి మునిశేఖర్ నాగిరెడ్డి తదితర సరస్వతి కేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

## అదానీ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 10:**

గూడూరులోని పాత బస్టాండ్ టవర్ క్లాక్ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ, కరపత్రాల పంపిణీ జరిగింది. కూటమి ప్రభుత్వం కూడా గత వైసిపి ప్రభుత్వంలాగే విద్యుత్ బారాలను కొనసాగిస్తోందని నాయకులు విమర్శించారు. ఆగస్టు 11న చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.యం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్,టి. వెంకటరామిరెడ్డి,బి.వి. రమణయ్య, అడపాల ప్రసాద్, పామంజి మణి,సుబ్బయ్య, ఏంబేటి చంద్రయ్య,వి.భాస్కర్ రెడ్డి,గండికోట మధు,బి.చంద్రయ్య, సి.పి.ఐ నాయకులు సి.హెచ్.ప్రభాకర్,సి.వి.ఆర్. కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి సేవా సంస్థ వితరణ

**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 10:**

గూడూరు లోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ బి కే ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న జాండ్రపేట గ్రామానికి చెందిన పనబాక శ్రీనాథ్ కు కాలేజీకి అవసరమైన బట్టలు,షూస్,బ్యాగ్,పుస్తకాలు, వ్యాన్, ఫీజు కోసం పదివేల రూపాయలు సంస్థ తరపున అందించినట్లు అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి, సెకరెటరీ జి చంద్రశేఖర్, ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు, ఐటిఐ ప్రభాకర్, రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్, డివిఎంసి సభ్యులు వెంకటేశ్వరరావు, వాకాటి రామ్మోహన్రావు, కుమార్ నాయుడు, పోతిరెడ్డి పెంచలయ్య, సంచి మునిప్రసాద్, గోల్డ్ మల్లికార్జున, ఇంతియాజ్, నాగేంద్ర , జాలేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# జీవకోనలో పోలీసు అవుట్ పోస్ట్ను ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పి








**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్ట్ 10**

ఆరు డివిజన్స్ 45 వేల మంది జనాభా కల్గిన జీవకోన ప్రాంతం లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసు అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పి . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మీడియా తో మాట్లాడుతూ జీవకోన ప్రాంతంలో పోలీసు అవుట్ పోస్ట్ ఫారెస్ట్, పోలీసులు సంయుక్తంగా ఏర్పాటు చేయడం జరిగినది. ఫారెస్ట్ డిఎఫ్ వో.. వివేక్ కూడా పూర్తి సహకారం తోనే పూర్తి చేశామన్నారు. జీవకోనలో పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో ఆరు డివిజన్లు కలిపి 125 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. తిరుపతికి జీవకోన జీవనాడిలాంటిదని వింటుంటే చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రాంతంలో వివిధ రాష్ట్రాల నుండి ఇక్కడకు వచ్చి ఇక్కడ జీవిస్తున్నారు. ఇక్కడ వివిధ సంస్కృతి, సాంప్రదాయాలు కల్గిన ప్రజలు జీవిస్తున్నారు. ఇప్పుడు..ఇక్కడ.. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అనేను అనుకుంటున్నాను. ఒకరు.. ఇద్దరు వల్ల జీవకోన ప్రాంత ప్రజలకు చెడ్డపేరు వస్తుంది. అలాంటి వారిని ఇక్కడ నుండి బయటకు పంపాలంటే... పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం. మీరు సమాచారం ఇస్తే చాలా... పోలీసులు స్పందించి సమస్య పరిష్కరించే చర్యలు చేపడతామని మాట ఇస్తున్నాను అని తెలిపారు ఇప్పటికే సీసి కెమెరా లతో పాటు డ్రోన్ కెమెరాలు బీట్లలను ఏర్పాటు చేసి జీవకోన ప్రాంతంలో గంజాయి సేవించే వారిని, గంజాయి విక్రయించే వారితోపాటు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి, రోడ్డు పై భర్తడే పార్టీలు, రోడ్డు మీద ఫోటోషూట్స్, బైక్ రేసులు చేసే వారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నాము. ముఖ్యంగా మీ పిల్లలు పట్ల తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతో ఉంది. మీ పిల్లలు ఎక్కడ కు వెళ్ళుతున్నారు.. ఇంటికి ఎప్పుడూ వస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు మీరు గ్రహించాల్సిన అవసరం ఎంతైన ఉంది. సమాజం బాగుండాలంటే... ప్రతి ఒక్కరూ వారి వారి పాత్ర పోషించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరూ పైన ఉంది. పోలీసు వారికి ప్రతి ఒక్కటి తెలిసిద్ధి అను కొనడ కంటే... మన వంతుగా కొన్ని తెలిసిన విషయాలు ప్రజలు కూడా సమాచారం ఇస్తే బాగుంటుదన్నారు. ఈ సందర్భంగా డిఎఫ్ వో వివేక్ మాట్లాడుతూ, ఆరు సంవత్సరాల క్రితం ఇక్కడ కు ట్రైనింగ్ ఆఫీసర్ గా వచ్చానని అప్పుడు కూడా పోలీసు అవుట్ పోస్ట్ పెట్టాలని ప్రపోజ్ పెట్టారు.. కాని కార్యరూపం దాల్చలేదన్నారు. జీవకోన ప్రజల కోసం ఇంత త్వరగా పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారిందన్నారు. నాకు ఎస్పీ గారు అన్నమయ్య జిల్లా ఎస్పిగా పని చేస్తున్నప్పటి నుండి పరిచయం అని ఇలాంటి అఫిసర్ ను ఎక్కువ చూడలేదన్నారు. ఎదైన పని మొదలుపెట్టామంటే అది పూర్తి చేసేవరకు నిద్రపోరని గుర్తు చేశారు. ఇలాంటి హర్షవర్ధన్ రాజు గారు తిరుపతి జిల్లా ఎస్పీ గా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగారు చోరవుకూడా ఎంతో ఉందన్నారు. తిరుపతి శాసన సభ్యుడు అరణి శ్రీనివాస రావు, సమావేశం లో మీడియా తో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జీవకోన లో మహిళల అభ్యర్ధన మేరకు పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి... ఇప్పుడు నిలబెట్టుకున్నారు. ఎస్పీగారు, ఫారెస్ట్ అఫిసర్ చోరవతో పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఎదైన గొడవలు జరినప్పుడు మన వంతుగా పోలీసు వారికి సమాచారం ఇస్తే... వేంటనే పోలీసు వారు వచ్చి ఆ సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

# పోలింగ్ కు సర్వ సిద్ధం జడ్పిటిసి ఉప ఎన్నికలు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వైయస్సార్ కడప పెన్ పవర్ ఆగస్టు 10**

జిల్లాలో ఈ నెల 12 న జరగనున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని వీసీ హాల్లో పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పులివెందుల ఒంటిమిట్ట ఉప ఎన్నికలను పకడ్బందీగా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 12న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి మొదటి విడత రాండమైజేషన్ పూర్తి చేసి రెండు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సంబంధించిన మెటీరియల్ను పోలింగ్ కేంద్రాలను పంపించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 ఆదివారం సాయంత్రం వరకు ఉప ఎన్నికల క్యాంపెయిన్ సమయం ముగుస్తుందని అభ్యర్థులు, పార్టీలు, ప్రతినిధులు, ఎటువంటి ప్రచారం నిర్వహించడం నిషేధమన్నారు. అలాగే స్థానికేతరులు క్యాంపియన్ లో పాల్గొన్నవారు ఆయా ప్రాంతాల నుంచి బయటికి వెళ్లాలన్నారు. లేనిపక్షంలో మోడల్ కూడా కండక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓటర్లకు పులివెందుల 95% ఒంటిమిట్టలో 96% పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి ఆదివారం సాయంత్రం లోపల అందజేస్తామన్నారు. గతంలో ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పులివెందులలో 15 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను ఒంటిమిట్టలో 10 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను గుర్తించడం జరిగిందన్నారు అక్కడ సిసి కెమెరాల పర్యవేక్షణ, వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ లేని పోలింగ్ స్టేషన్లో వద్ద మైక్రోఅబ్జర్వను నియమించామని తెలిపారు. అలాగే ఉప ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్లో వద్ద త్రాగునీరు మెడికల్ ఎమర్జెన్సీ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామపంచాయతీలు వద్ద పరిధిలో లేని పోలింగ్ స్టేషన్లు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సిస్టం సంబంధించి ఆర్టీసీ ఆటోలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అలాంటి పోలింగ్ బూతుల వద్ద నలుగురు సిబ్బందితో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ నాడు పవర్, క్యూలైన్ మేనేజ్మెంట్ వంటివి పూర్తి స్థాయిలో సిద్ధం చేశామన్నారు ఈనెల 11వ తేదీన ఉదయం పులివెందుల ఒంటిమిట్టకు పోలింగ్ మెటీరియల్ ను అందజేయడం జరుగుతుందన్నారు. హింసాత్మక ఘటనలకు తావు లేకుండా కట్టుతిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ తేదీ నాడు ఐదు గంటల వరకు క్యూలో నిలబడిన వారందరికీ ఓటు వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ లో పాల్గొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములకు తరలించడం జరుగుతుందన్నారు ఈనెల 14వ తేదీన స్థానిక మూలాన ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ నందు కౌంటింగ్ ప్రక్రియ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... జడ్పిటిసి ఉపఎన్నికలకు సంబంధించి గత పది రోజులుగా కసరత్తులు ప్రారంభించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా సమస్యాత్మక ప్రాంతాలలో ఆర్మ్డ్ స్పోర్ట్స్ నియమించడం జరిగిందన్నారు రూట్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకొని స్టాటిస్టికల్ సర్వే లైన్స్ తో కట్టుదిట్టమైన పటిస్తా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జిల్లాలోని మొత్తం 13 చెక్ పోస్ట్ ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల ఒంటిమిట్ట నియోజకవర్గ పరిధిలోని ఎంట్రీ పాయింట్లు వద్ద కట్టుదిద్దమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్యాంపెయిన్ పూర్తయిన తర్వాత స్థానికేతరులు ఎవరు ఆయా ప్రాంతాలను వీడి వెళ్లాలన్నారు హోటల్స్ లాడ్జిలు కళ్యాణ మండపాలు అన్నిటిని పరిశీలిస్తున్నామని తెలిపారు. ట్రబుల్ షూటర్స్, బాంబు మేకర్, రౌడీషీటర్స్ నేర చరిత్ర కలిగిన వారందరి బైండోవర్ చేశామన్నారు. ఎన్నికలకు సమస్యలు సృష్టిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు పోలింగ్ స్టేషన్లో వద్ద వంద మీటర్ల పరిధిలో ఏపీఎస్పీ బెటాలియన్ తో సెక్యూరి, వీడియో కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. చదురుమదురు సంఘటనలు జరగకుండా వజ్రా వెహికల్స్, మొబైల్ కెమెరా వెహికల్స్, నేత్ర వంటి అత్యాధునిక వ్యవస్థలతో గస్తీ కాస్తున్నామన్నారు. అలాగే పులివెందుల ఒంటిమిట్ట ప్రాంతాలలో రెండు డ్రోన్లతో గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రిటికల్ సమస్యాత్మక ప్రాంతాలలో అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు గ్రామాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి మూడు గ్రామాలను పరిధిలో పోలీస్ ఇన్స్పెక్టర్ పదిమంది కానిస్టేబుల్ తో భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ రాత్రి సమయాల్లో కూడా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి



**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 10 :**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి తుహిన్ కుమార్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు దక్షిణ గోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.

## మనోబంధు ఫౌండేషన్ ద్వారా మానసిక అభాగ్యులకు విముక్తి..

### డాక్టర్ సురేష్ బాబు.. సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి



**కడప పెన్ పవర్ ఆగస్టు 10**


మనోబంధు ఫౌండేషన్ ద్వారా రాయలసీమలోని వివిధ ప్రాంతాల నుండి రోడ్ల వెంబడి, వీధుల వెంబడి, మానసిక అనారోగ్య వ్యక్తులను గుర్తించి వారిని అక్కున చేర్చుకుని కడపలోని మానసిక వైద్యశాల రిమ్స్ నందు చేర్పించడం జరుగుతుంది. అక్కడ ఒకటి రెండు నెలలు మంచి ఔషధము, సాత్విక ఆహారము అందించడం ద్వారా ఆరోగ్య వంతమైన జీవితాన్ని ఇవ్వగలమని డాక్టర్ సురేష్ బాబు తెలియజేశారు. అందులో భాగంగా ఆదివారం రిమ్స్ మానసిక వైద్యశాల నందు వివిధ ప్రాంతాల నుండి స్పెషల్ డ్రైవ్ లో గుర్తించిన మానసిక అనారోగ్య వ్యక్తులను కడప రిమ్స్ మానసిక వైద్యశాలలో చేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పోలీస్ వారి సహకారము, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, అనూష, మాబు, శ్రీనివాసులు, శశికళ, నాగేంద్రబాబు, సూపర్వైజర్ సురేష్, మనోబంధు కన్వీనర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొనడం జరిగినది.

# జల జీవన్ మిషన్ శిలాఫలకాల ధ్వంసం కేసులో ఇద్దరు అరెస్టు...

## రాజకీయ వివాదం సృష్టించేందుకు కుట్ర... -వివరాలు వెల్లడించిన డీఎస్పీ పి.శ్రీధర్

**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 10**

కావలి రూరల్ మండలం, తుమ్మలపెంట గ్రామంలో జల జీవన్ మిషన్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రభుత్వ శిలాఫలకాలను ధ్వంసం చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. ఆదివారం డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ ఈ ఘటన వెనుక రాజకీయ పార్టీల మధ్య విభేదాలు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కుట్రలో భాగంగా శిలాఫలకాలను కూల్చివేసిన కేసులో పామంజి యానాదయ్య, కోడూరు జక్కరయ్య, కోడూరు ప్రేమ్ సాగర్, వాయిల తిరుపతి, కుమారి రాజు, కుమారి శ్రీను, కొల్లు ఏడుకొండలు ప్రధాన నిందితులుగా ఉన్నారని తెలిపారు. నిందితులందరూ వైఎస్సార్సీపీ పార్టీకి చెందినవారని చెప్పారు. ఈ కేసులో భాగంగా ఆగస్టు 9న పామంజి యానాదయ్య, కోడూరు జక్కరయ్యలను అరెస్టు చేశామని, వారి నుంచి శిలాఫలకాలను కూల్చివేసేందుకు ఉపయోగించిన జేసీబీ, ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. గతంలో పామంజి యానాదయ్య 2021లో వైఎస్సార్సీపీ నాయకులైన కుమారి రాజు, వాయిల తిరుపతి, సుకుమార్ రెడ్డిలతో కలిసి తుమ్మలపెంట సెంటర్లో ఒక వెంచర్ వేసి ప్లాట్లను అమ్మివేశారు. ఆ సమయంలో ప్లాట్లకు, రోడ్డుకు మధ్య ఉన్న శిలాఫలకాలను తొలగిస్తామని ప్లాట్లు కొనుక్కున్నవారికి హామీ ఇచ్చారు. ప్లాట్లు కొనుక్కున్నవారు శిలాఫలకాలను తొలగించమని ఒత్తిడి చేయడంతో, యానాదయ్య ఈ విషయాన్ని కుమారి రాజు, వాయిల తిరుపతి, కుమారి శ్రీనులకు తెలియజేశారు. దీనితో ఆగస్టు 6వ తేదీ రాత్రి మార్కండేయపురంకు చెందిన కోడూరు జక్కరయ్యకు చెందిన జేసీబీ, ట్రాక్టర్ ద్వారా శిలాఫలకాలను కూల్చివేసి, వాటిని జక్కరయ్య ఇంటి పక్కన ఉన్న పొలంలో పడేశారు అని అన్నారు. శిలాఫలకాల ధ్వంసం తమ మీదకు రాకుండా ఉండటానికి, ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో ఆగస్టు 8న కుమారి శ్రీను, కుమారి రాజు, కొల్లు ఏడుకొండలు మరికొంతమంది వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి కూటమి ప్రభుత్వం శిలాఫలకాలను ధ్వంసం చేసిందని ఆరోపిస్తూ ఒక వీడియోను తయారు చేసి, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేశారు. ఈ కేసుతో కూటమి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, తమ చర్యలను కప్పిపుచ్చుకోవడానికే నిందితులు తప్పుడు ఆరోపణలు చేశారని డీఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు జరుగుతోందని, మిగిలిన నిందితులను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ సీఐ జి.రాజేశ్వరరావు, రూరల్ సర్కిల్ సిఐ పాపారావు, ఒకటో పట్టణ సిఐ ఫిరోజ్, రెండో పట్టణ సీఐ గిరిబాబు, ఎస్సైలు తిరుమలరెడ్డి, బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.



### రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కావలి డివిజన్ అధ్యక్షుడిగా

# తహసిల్దార్ ఏకగ్రీవంగా ఎన్నిక





**కావలి పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 10**

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కావలి డివిజన్ యూనిట్ ఎన్నికలు ఆదివారం పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో జరిగాయి.ఈ ఎన్నికల్లో కావలి తహశీల్దారు పి. శ్రావణ్ కుమార్ అధ్యక్షుడిగా, డిప్యూటీ తహశీల్దారు వి.వి. మురళీధర్ రాజు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ ప్రెసిడెంట్ గా తహసీల్దార్, దగదర్తి పి.కృష్ణ , వైస్ ప్రెసిడెంట్ గా కలిగిరి ఎమ్మార్వై బి.లీలా సుజీ, వైస్ ప్రెసిడెంట్ గా అల్లూరు ఎమ్మార్వై ఎస్. ప్రభుదీప్, వైస్ ప్రెసిడెంట్ గా విడవలూరు ఎమ్మార్వై ఎండి.అబ్దుల్ సలాం, జాయింట్ సెక్రటరీ గా ఆర్డీఓ కార్యాలయం ఓ ఎస్ కె.కనకాద్రి, జాయింట్ సెక్రెటరీ గా కావలి తహశీల్దారు కార్యాలయం సీనియర్ సహాయకులు ఏ వి వి.ప్రసాద రావు, జాయింట్ సెక్రటరీ గా దుత్తలూరు సీనియర్ సహాయకులు ఎస్ డి గులాం, కోశాధికారిగా బోగోలు డిప్యూటీ తహశీల్దారు కె.భరత్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా కావలి తహసిల్దార్ ఆఫీస్ ఎం.రాజేంద్ర ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా, జలదంకి తహసీల్దార్ కార్యాలయం బి.స్వప్న , ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కలిగిరి తహశీల్దారు కార్యాలయం జె మోనాలినీ థెరిస్సా, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ గా, వింజమూరు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ పి.ఇమ్రాన్ ఖాన్, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ గా, ఆత్మకూరు ఆర్డీఓ ఆఫీస్ జూనియర్ సహాయకులు ఏం.యానాది తిరుపతయ్య , ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పి. హేమంత్ కుమార్, కే. శ్రీనివాసులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా నాయకులు యు. లక్ష్మి, పి. నరసారెడ్డి పర్యవేక్షణలో ఈ ఎన్నికలు జరిగాయి. కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా నాయకులు అభినందించారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

**27 వేల 240 రూపాయల స్వాధీనం**



**బెస్తవారిపేట,పెన్ పవర్ ఆగస్టు 10**

మండలంలోని మోక్షగుండం గ్రామపంచాయతీ పరిధిలోని పెంచికలపాడు పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని ఆదివారం అరెస్టు చేసినట్లు బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 27 వేల 240 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. బేస్తవారిపేట మండలంలోని గ్రామాలలో ఎక్కడైనా పేకాట, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులకు సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. అలా సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అరెస్టు చేసినా ఆరుగురిని సోమవారం గిద్దలూరు కోట్లు హాజరు పరిచయం ఉన్నట్లు రవీంద్రారెడ్డి తెలిపారు.

## వివాహానికి హాజరైన మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి



**లింగసముద్రం పెన్ పవర్, ఆగష్టు 10**

మండలంలోని మాలకొండరాయనిపాలెం గ్రామంలో డబ్బుకొట్టు రసూల్ - రత్తమ్మ జేష్ట పుత్రుడు కాలేష్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరుడు కాలేష్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట వరికూటి కృష్ణారెడ్డి, బత్తిన మధుసూదన్ రావు, మద్దెల రవిబాబు, మేకనబోయిన శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## పబ్లిక్ గ్రీవిన్స్ సమావేశానికి మండల ప్రజలు విచ్చేయాలి.. అక్షింతల కృష్ణా యాదవ్.



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, ఆగస్టు 10**

శ్రీ కాళహస్తి నియోజకవర్గ స్థాయి ప్రజా గ్రీవిన్స్ పరిష్కార సమావేశాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు జిల్లా కలక్టర్ డా.ఎన్ వెంకటేశ్వర్లు సోమవారం నాడు పట్టణంలోని శ్రీ కాళహస్తి పంచాయతి రాజ్ అతిథి గృహంలో నిర్వహించబడుతుందని శ్రీ కాళహస్తి మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అన్నదాత సూఖీభవ పధకం ప్రారంభ కార్యక్రమాన్ని శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు తమ సమస్యలను కలక్టర్,ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే స్పందించి కలక్టర్ తో మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవిన్ సెల్ కార్యక్రమాన్ని శ్రీ కాళహస్తిలో నిర్వహించాలని కోరారు. అందులో భాగంగా సోమవారం నాడు పబ్లిక్ గ్రీవిన్ సెల్ కార్యక్రమం ఏర్పాటు చేశారని అక్షింతల కృష్ణ యాదవ్ తెలిపారు. గత వైకాపా పాలనలో మండలంలోని రైతులకు తెలియకుండా పెద్దఎత్తున భుములు వారి పేరు నుంచి ఇతరుల పేరుతో ఆన్లైన్ లో మారిపోవడం జరిగింది. కావున శ్రీ కాళహస్తి మండల ప్రజలు, రైతులు విచ్చేసి తమతమ సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవిన్స్ సెల్ కార్యక్రమానికి విచ్చేసి సద్వినియోగం చేసుకొవాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే ప్రజలు ప్రభుత్వ పధకాలు అందకుండా ఉన్నా మరేదైనా సమస్యలపై వారి ఫిర్యాదులు స్వయంగా అధికారులు స్వీకరించి సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసుకోని పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ తెలిపారు.

## నారకొండ నారాయణస్వామిని దర్శించుకున్న కోవిలంపాడు ఎంపిటిసి సరస్వతి వెంకటేశ్వర్లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**

మండలంలోని రెడ్డి గారి కొత్తపల్లి సమీపంలోని నారకొండలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి పూజా కార్యక్రమంలో ఆదివారం కోవిలంపాడు ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర్లు, బోయళ్ల రాజేంద్రరెడ్డి, అమడసాని చెన్నారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారి రోశిరెడ్డి(శాంతానంద స్వామి) గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు ప్రమాద శాత్తువతో ఇద్దరు మృతి





**కావలి పెన్ పవర్ ఆగష్టు 10**

కావలి రూరల్ మండలం మత్స్యకారుల గ్రామాలైన తుమ్మలపెంటలో ఆదివారం విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. మత్స్యకారులు సముద్రంలో చేపల పట్టేందుకు వల వేసి ఉన్నారు. అనంతరం మరల తిరిగి ఆ వల దగ్గరకు వెళుతున్న సమయంలో అక్కడ ఏమి జరిగిందో.. ఏమో తెలియదు... కానీ ప్రమాదశాత్తువ అక్కడ మునిగిపోవడం జరిగింది. ఇంతలోనే అక్కడ పర్యవేక్షిస్తున్న మెరైన్ పోలీసులు ప్రమాదాన్ని పసిగట్టిన వెంటనే వారు ఒక తెప్ప లాంటి బోటు మీద సమయస్ఫూర్తితో ప్రమాదాన్ని గ్రహించి వేగంతో వెళ్లి ఆ అక్కడ ప్రమాదాన్ని గ్రహించి, మునిగి పోతున్న శవాలను ఆ బోటు మీద వేసుకొని రావడం జరిగింది. లేకపోతే ఆ మృతదేహాలు కూడా లభ్యమయ్యే వి కాదని, మేరైన్ పోలీస్ సమయస్ఫూర్తి వలన మృతదేహాలు దొరికినవి లేకపోతే మృతదేహాలు రెండు రోజులు తర్వాత అవి సముద్రపు ఎక్కడో అంచులో కొట్టుకోవచ్చని మత్స్యకారులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆ ప్రాంతపు పల్లె కారులు మెరైన్ పోలీసుల్ని అభినందించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 10**

ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణానికి చెందిన గుత్తి జనార్ధన్- సునంద దంపతుల కుమారుడు ఈశ్వర్ రిషి వివాహం పట్టణంలోని ఎంజిఆర్ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జలదంకి మండలం అన్నవరం కు చెందిన ముచ్చాల మనోహర్ రెడ్డి- విజయలక్ష్మి దంపతుల కుమార్తె ఆదీష వివాహం కావలి పట్టణంలోని కృష్ణం రాజేశ్వరమ్మ టౌన్ హాల్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణానికి చెందిన సొంగా కుమార్ - మమత దంపతుల కుమారుడు శరత్ వివాహ వరలక్ష్మి వ్రత కార్యక్రమం బాపూజీ నగర్ లోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణానికి చెందిన లాకా శ్రీనివాసులు- శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె ఖ్యాతిశ్రీ ఓణీ ల కార్యక్రమం మరియు వారి కుమారుడు వెంకట్ ధన్మయ్ కుమార్ పంచె కట్టు కార్యక్రమం దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కావలి పట్టణం 19వ వార్డుకు చెందిన టీడీపీ కుటుంబ సభ్యుడు షేక్ గౌస్ బాషా ఆదివారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే 19వ వార్డులోని వారి నివాసానికి చేరుకుని గౌస్ బాషా పార్థివ దేహాన్ని దర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాధవన్ పుట్టినరోజు వేడుకలు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు10**

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు మాధవ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టేరు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శాసనాల సరోజిని, కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ సతీష్ రామకృష్ణ, ప్రవీణ్ దాస్ ,సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒలేటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాటంరెడ్డి



**కావలి : పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 10**

సీనియర్ పాత్రికేయులు ఒలేటి నాగేశ్వరరావు మృతి పాత్రికేయ రంగానికి వ్యక్తిగతంగా నాకు తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు .ఆయన ఆదివారం పట్టణంలోని నాగేశ్వరరావు నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన మృతి పట్ల తమ సంతాపాన్ని తెలియజేశారు. అలానే ఆయన ఒక పాత్రికేయులు గా రాణిస్తూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటు వారి సమస్యల పట్ల స్పందిస్తూ సామాజికంగా,సమాజ సేవలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలను కావలిలో జర్నలిస్టులు కొనసాగించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాకు అనారోగ్య సమస్యతో ఆరోజు రాలేకపోయానని భగవంతుడు వారి కుటుంబానికి అండగా ఉండాలని ఆకాంక్షించిచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కృష్ణంరాజు,గోసల గోపాల్ రెడ్డి, పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో ఘనంగా మాధవ్ పుట్టినరోజు వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 10**

మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలో ఆదివారం నాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు మాధవ్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. అలాగే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాధవ్ బర్తడే కేక్ ను బిజెపి నాయకులు కట్ చేసి, అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మన్నం సురేష్, కల్లం సుబ్బారెడ్డి, ఎస్ చంద్రశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలు నగర టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.కె ఖాసిం, ఎస్.కే అల్తాఫ్**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 10**

ఒంగోలు నగర టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్థానిక ఖాసిం బిల్డింగ్ లో జరిగినది. ముందుగా ఒంగోలు నగర టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం రాష్ట్ర సీనియర్ నాయకులు టెక్స్ టైలర్ ఎస్.కె హుస్సేన్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ టైలర్స్ సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం తమ వంతు ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇంకా కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బి. శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా సి.హెచ్ సురేష్, కోశాధికారి ఎన్. బాల చైతన్య లతోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టైలర్స్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఒంగోలు నగర టైలర్స్ కార్యవర్గ సభ్యులు ఎస్ సందీప్, ఎస్ కే జానీ, ఎస్ కే రహమాన్, మాజీ అధ్యక్షులు ఎస్ కే సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా కదిరి జన్మదిన వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**

కనిగిరి మాజీ శాసనసభ్యులు విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి కదిరి బాబురావుకి కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పేద మహిళలకు నిత్యావసర సరుకులు,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్ రావు దంపతులు, కదిరి పార్థసారథి దంపతులు, కదిరి బాలకృష్ణ దంపతులు, బొత్స సందీప్ దంపతులు, కదిరి పిచ్చయ్య, కదిరి కృష్ణ,కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును సందర్శించిన ఎఎంసి చైర్మన్ ఇమాంస



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 10**

పొదిలి పట్టణంలో ఆదివారం నాడు నూతనంగా ప్రారంభించిన ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపు నిర్వాహకులు బుజ్జి తో మాట్లాడి షాపు నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆధునాతనమైన హంగులతో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులు బుజ్జిని ఏ ఎం సి చైర్మన్ డాక్టర్ ఇమాంస ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఇమాంస తమ షాపును సందర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన నిర్వాహకులు బుజ్జి, చైర్మన్ ఇమాంసాను శాలువతో సత్కరించి, సాదరంగా స్వాగతం పలికారు.

## అసాంఘిక కార్యక్రమాలకు చెక్...కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసుల

**గూడూరు, పెన్ పవర్,ఆగస్టు 10**

గూడూరు పట్టణ సమీపంలోని గాంధీ నగర్ టిడ్కో గృహాల్లో పోలీసులు ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనులను అరికట్టే దిశగా నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని ఐదు ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్, గూడూరు 1వ పట్టణ ఎస్సై తిరుపతయ్యతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# భవిష్యత్ లో విద్యార్థులు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 10**

భవిష్యత్ లో విద్యార్థులు ఎక్కడ స్థిరపడిన తము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆదివారం ఓర్వకల్లు మండలం కాల్వ బుగ్గ ఏ. పి.రెసిడెన్షియల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనం చదివిన పాఠశాల నుండి ఏ స్థాయిలో స్థిరపడినం, ఆ విధంగా స్థిరపడాలంటే ఏ విధంగా చదవాలి అని చెప్పేందుకు ఇటువంటి రోజు చాలా ఉపయోగపడుతుందన్నారు.. అప్పటి సమయంలో పాఠశాలలో కాంపౌండ్ ఉండేది కాదని తను పంచాయతీ రాజ్ డైరెక్టగా గా ఉన్న సమయంలో 50 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మించడం జరిగిందన్నారు... అదే విధంగా ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం కొరకు 15 లక్షల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు..అదే విధంగా సిల్వర్ జూబ్లీ కళాశాల కి సంబంధించిన ప్లే గ్రౌండ్ కొరకు 33 లక్షల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు.. పీఎం శ్రీ కింద 14 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందులో 12 కోట్ల రూపాయల పనులను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు..సాంఘిక సంక్షేమ వసతి గృహాలు అన్ని కూడ మరమతుల కొరకు 8 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడంతో పాటు 90 శాతం పనులు కూడా పూర్తయ్యాయి అన్నారు.. అదే విధంగా బీసీ సంక్షేమ గృహాల మరమ్మతులకు ఎంపీ లాడ్స్ కింద కోటి రూపాయలు, డి ఎం ఎఫ్ కింద 50 లక్షల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు..ఇక్కడ ఉన్న ప్లే గ్రౌండ్ కి సంబంధించిన లెవెలింగ్ పనులకు 30 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.. అదే విధంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సోలార్ రూఫ్ ఏర్పాటు చేయడంలో భాగంగా మొదటగా ఈ పాఠశాలలోనే 26 లక్షల రూపాయలతో సోలార్ రూఫ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. గ్రీన్ కో కంపెనీ వారి ఆధ్వర్యంలో జగన్నాథ గట్టు వద్ద క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పేటెంట్ ల కొరకు వచ్చిన అటెండెంట్ కొరకు హాల్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు..జిల్లాలో పి 4 పాలసీ కింద గుర్తించిన బంగారు కుటుంబాలను కూడా దత్తత తీసుకునే ప్రక్రియ దాదాపు పూర్తి అయిందన్నారు... బనావసి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్నల్ రోడ్లు , మరమ్మతులు పనులు కూడా చేయించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన సందర్భంగా తన సహ విద్యార్థులు, టీచర్లు, ఉపాధ్యాయులతో సమావేశం అయి, అప్పటి జ్ఞాపకాలను, అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.. అనంతరం ఆ పాఠశాలలో వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులను కలెక్టర్ అందచేశారు.. కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధిని సేవలో పలువురు ప్రముఖులు





**కాణిపాకం/పెన్ పవర్/ఆగస్టు10**

కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు దర్శించుకున్న వారిలో తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.చిత్తూరు జిల్లాకోర్టుప్రధానన్యాయ మూర్తిఅరుణ సారిక. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పట్టాభిరామ్ వీరు వేరు వేరుగాకుటుంబ సభ్యులతో కలిసిస్వామివారి నిదర్శించుకున్నారు.



వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసిస్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం స్వామివారి చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, కాణిపాకం ఎస్సై నరసింహులుస్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే విద్యతో ఎంతో ఉపయోగం

**పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు స్పష్టం**





**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 10**

ఆత్మరక్షణకు కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ విద్యలు ఎంతగానో ఉపయోగపడతాయని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నాడు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సీనియర్ కరాటే మాస్టర్ వడ్డే వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారులకు కరాటే ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ కరాటే లాంటి విద్యలను నేర్చుకోవడం ఎంతో మంచిది అన్నారు. ముఖ్యంగా మహిళలు కూడా కరాటే విద్య పట్ల ఆసక్తి చూపించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాణ రక్షణకు ఇటువంటి మార్షల్ ఆర్ట్స్ విద్యలు ఎంతగానో తోడ్పడతాయని సీఐ వెంకటేశ్వర్లు చెప్పారు. అనంతరం కరాటే విద్యలో ప్రావీణ్యత ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు సీఐ వెంకటేశ్వర్లు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే విద్యార్థులకు కరాటే విద్య నేర్పిస్తున్న మాస్టర్ వడ్డే వేణును, సీఐ వెంకటేశ్వర్లు, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## జెవివి జిల్లా అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులుగా వెంకట్రావు, శ్రీనివాసరెడ్డిలు ఎన్నిక



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 10**

జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా 18వ మహాసభలు గిద్దలూరు లోని కె.యస్.వి గ్రాండ్ (యస్.యస్ ప్లాజా) లో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభ జెవివి నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి ప్రకటించారు. జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బి.జవహర్, డాక్టర్ బి. హరిబాబు, డాక్టర్ టి.చెన్నకృష్ణ,ప్యాట్రన్స్ గా ఎ.వి. పుల్లారావు, కే. సుబ్రహ్మణ్య చారిలను, జిల్లా అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులుగా యు. వెంకట్రావు, జి. శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారిగా బి.తిరుపతయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా డి.ఎల్.ప్రసాద్, షేక్ ఖాజా హుస్సేన్,యు.భాస్కర్, నల్లూరి వెంకటేశ్వరావు, మండ్ల శ్రీనివాసులు, డి.గురుస్వామి,జిల్లా కార్యదర్శులుగా బి.దేవప్రసాద్, ఎ.విశ్వరూపం, యన్.టి.వెంకటేష్, డి.బాలు నాయక్,వై. రవికుమార్, వివిధ సబ్ కమిటీల కన్వీనర్లుగా డాక్టర్ బి.శరత్ (ఆరోగ్య విద్య),షేక్ బషీరున్నీసా బేగం(సమతా), రమణయ్య (సాంస్కృతికం),ఎస్.వి.రంగారెడ్డి (శాస్త్ర-సాంకేతిక), జె.శేఖర్ ( సోషల్ మీడియా), వి.మాల కొండారెడ్డి (ఆడిట్ కమిటీ)లను మరియు 40 మంది జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభ ముగింపు సమావేశంలో నూతనంగా ఏర్పడిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యు వెంకట్రావు, జి. శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ జెవివి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ- ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లోని 8 ,9 ,10 వ తరగతి విద్యార్థులకు సెప్టెంబర్ 20 తేదీన నిర్వహించనున్న పాఠశాల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలను జయప్రదం చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయు%ఖీ%లు, యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు జన్మదిన వేడుకలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**

సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలల ఆవరణలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే,విశాఖ పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు విద్యాసంస్థల వ్యవస్థాపకులు కదిరి బాబురావు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసిలు మునగల నారాయణ రెడ్డి, కాశిరెడ్డి,లు కేక్ కట్ చేసి కదిరి బాబురావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల ఉద్యాన కళాశాలలు మారుమూల ప్రాంతంలో స్థాపించి అన్నివిధాల అభివృద్ధి చేసి విద్యాపరంగా వసతుల పరంగా ఆధునిక టెక్నాలజీ పరికరాలు అందుబాటులో ఉంచారని అన్నారు.కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసారని కొనియాడారు .భగవంతుని దయతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్నం తిరుపతయ్య, టి బాబురావు, నున్నా నారాయణ,షేక్ నాయబ్ రసూల్, పాశం సురేష్, ,షేక్అహమ్మద్, కదిరి రఘు సుంకరిఅంజనాద్రి,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

